# అద్దంలా అంతర్గత రహదారులు



పటేల్ నగర్‌లో సీసీ రోడ్డు ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 23 : మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులను అద్దంలా తీర్చిదిద్దుతున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. సోమవారం అంబర్‌పేట డివిజన్, పటేల్‌నగర్‌లో రూ.13 లక్షల అంచ నాతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు ఏర్పాటు పనులను కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజవకర్గ వ్యాప్తంగా కొత్తగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో పాటు మంచినీటి, డ్రైనేజీ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాల్‌ల ఏర్పాటు వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ముఖ్యంగా స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ, మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, బీఆర్ఎస్ నాయకుడు జాఫర్‌తో పాటు బస్తీవాసులు, స్థానిక బీఆర్ఎస్ పాల్గొన్నారు.

**పేరుపేరునా పలకరిస్తూ.. సమస్యలపై ఆరా తీస్తూ**

పటేల్‌నగర్‌లో కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్‌తో కలసి ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పాదయాత్ర నిర్వహించారు. పేరు పేరునా అందరినీ పలకరిస్తూ యోగ క్షేమాలతో పాటు సమస్యలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.

## పార్కు ఏర్పాటు చేయాలి



గోషామహల్ నియోజకవర్గం జ్ఞాన్‌బాగ్ కాలనీలో పార్క్ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని, ఆ స్థలంలో పార్క్‌ను నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ కోరారు. మంత్రిని మినిస్టర్ క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల జీహెచ్ఎంసీ కమిషనర్ బస్తీల వారు ముందుకు వస్తే వారికి పార్క్ నిర్మాణం చేయిస్తామని ప్రకటించారని, జ్ఞాన్‌బాగ్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో పార్క్ నిర్మాణం జరిగేలా చూడాలని, కబ్జాను నివారించాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

- అబిడ్స్

### కరెంట్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం : మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

**ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు..**

ఇంపీరియల్ గార్డెన్, మొఘల్ రెసిడెన్సి అపార్టుమెంట్, మోర్ సూపర్ మార్కెట్, శాంతినగర్, విజయ్‌నగర్ కాలనీ, లక్ష్మీనగర్, పీఎస్‌నగర్, పోలీస్ క్వార్టర్స్, వీబీఆర్ఐ, నైస్ హాస్పిటల్, మల్లేపల్లి ఐటీఐ, ఎ బ్యాటరీ లైన్, హుస్సేని మసీద్ ప్రాంతాలు

**మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..**

గోకుల్‌నగర్, కైలాస్ నగర్, శాన్‌నగర్, ఫిరోజ్‌గాంధీనగర్, ఇందిరానగర్, మొజంపురా, గ్లోరి థియేటర్, హాశంనగర్, విజయ్‌బాగ్ అపార్ట్‌మెంట్, అంబా హాస్పిటల్, ఏవీ కాలేజీ, వెనుకవైపు, మల్లేపల్లి, టోటల్ గ్యాస్ పెట్రోల్ పంప్, ఇందిరానగర్, ధోబీ ఘాట్, గాంధీ విగ్రహం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

### లంగర్‌హౌస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా మాథుర్



లంగర్‌హౌస్ డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా విప్పు మాథుర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో మాథుర్‌ను సభ్యులందరూ ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా రెడ్డి శెట్టి కృష్ణమూర్తి, కోశాధికారిగా వేముల రాములు, పీఆర్వోగా కౌకుంట్ల ప్రవీణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

- మెహిదీపట్నం

### తప్పిపోయిన బాలుడు



సుల్తాన్ బజార్ : విజయనగరం నుంచి తప్పిపోయి నగరానికి వచ్చిన బాలుడిని ట్రాఫిక్ కంట్రోలర్ రూమ్ సిబ్బంది హెచ్‌జీ ఆఫీసర్ నాగార్జున గుర్తించి సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. తప్పిపోయిన బాలుడు రాఘవేంద్ర విజయనగరానికి చెందిన వాడిగా గుర్తించారు.

## బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కాచిగూడ, డిసెంబర్ 23 : తెలంగాణలో నిర్వహించే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రం అగ్ని గుండమవుతుందని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. బీసీ యువజన రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, బీసీ నాయకుడు మిరియాల యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలోని అభినందన్ హోటల్‌లో వివిధ సంఘాల బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేయాలని, రిజర్వేన్లు లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణలో గ్రామ పంచాయతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపునకు తక్షణమే చర్యలు చేపట్టాలని, బీసీలకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్టంలో 54 శాతం ఉన్న బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో నీలం వెంకటేశ్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, అనంతయ్య, మోదీ రామ్‌దేవ్, వీరన్న, నిఖిల్ పాల్గొన్నారు.

## జానపద కళలను పరిరక్షించుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.వి. రమణాచారి

రవీంద్రభారతి : అంతరించిపోతున్న తెలంగాణ రాష్ట్ర జానపద కళలు, కళాకారులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, తెలంగాణ పూర్వ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ , సారిపల్లి కొండల్‌రావు ఫౌండేషన్ సౌజన్యంతో యువకళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు నగదు పురస్కారం – ఆత్మీయ సత్కార కార్యక్రమం సోమవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. సారిపల్లి కొండలరావు సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమణాచారి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు నగదు పురస్కారం, ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, డా.వెన్నల, సుంచు లింగయ్య పాల్గొన్నారు. సభకు ముందు పలువురు జానపద కళాకారులు ఆలపించిన గేయాలు మంత్రముగ్ధులను చేశాయి.

### దాతృత్వం చాటుకున్నారు..



సుల్తాన్‌బజార్ : తెలంగాణ వైద్య విధాన పరిషత్ కింగ్‌కోఠి జిల్లా దవాఖానకు రోగి సహాయతా ట్రస్టు ప్రతినిధులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం దవాఖాన ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ఎంవో డాక్టర్ సాధనలకు ట్రస్టు ప్రతినిధులు పీటల్ హృదయ స్పందనను పరిశీలించే 3 యంత్ర పరికరాలను, టీ ఫ్లాక్స్, దుప్పట్లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కింగ్ కోఠి జిల్లా దవాఖాన గైనకాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ సూర్యశ్రీ, రోగి సహాయతా ట్రస్టు ప్రతినిధులు గీతాసురాన, దిలీప్, వైద్యులు మాధవి, సరిత, మమత, ఉద్యోగులు పాల్గొన్నారు.

### టీజీసీటీఏ ఎన్నికల్లో బ్రిజేశ్ ప్యానల్ విజయం

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ డిగ్రీ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) ఎన్నికల్లో డాక్టర్ ఇ.బ్రిజేశ్ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఓయూ ఫ్యాకల్టీ క్లబ్‌లో నిర్వహించిన ఎన్నికల్లో డాక్టర్ ఇ.బ్రిజేశ్ ప్రధాన కార్యదర్శిగా రెండోసారి విజయం సాధించారు. అధ్యక్షుడిగా డాక్టర్ బి.శ్రీనివాస్‌గౌడ్, చైర్మన్‌గా డాక్టర్ సౌందర్య జోసెఫ్, మహిళా కార్యదర్శిగా డాక్టర్ ఎం.భవాని, అకాడమిక్ కార్యదర్శిగా డాక్టర్ గోపాల సుదర్శనం, ఆర్థిక కార్యదర్శిగా డాక్టర్ గంగాధర్, ఉపాధ్యక్షులుగా మల్టీజోన్ 1 నుంచి డాక్టర్ ఆడెపు రమేశ్, మల్టీజోన్ 2 నుంచి డాక్టర్ జీఎన్ జగన్, కార్యదర్శిగా మల్టీజోన్ 1 నుంచి డాక్టర్ ఎస్.హరీశ్‌కుమార్, మల్టీజోన్ 2 నుంచి డాక్టర్ ఎం.రామాచారి, ఓయూ కార్యదర్శిగా డాక్టర్ రాకేశ్ భవాని, కేయూ కార్యదర్శిగా డాక్టర్ సమ్మయ్య, మహాత్మాగాంధీ వర్సిటీ కార్యదర్శిగా డాక్టర్ యాదయ్య, పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శిగా డాక్టర్ పి.రాములు, శాతవాహన వర్సిటీ కార్యదర్శిగా డాక్టర్ రాజేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రిజేశ్ మాట్లాడుతూ డిగ్రీ లెక్చరర్ల సమస్యలపై పోరాడుతామన్నారు. ఉన్నత విద్యాశాఖలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు వివిధ కార్యక్రమాల ద్వారా ఉన్నత విద్య అభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



గత ప్రభుత్వం హయాంలో టోలిచౌకిలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడానికి రూ.297 కోట్లతో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారులతో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ డ్రైనేజీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

- మెహిదీపట్నం



ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడానికి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం సాయంత్రం మెహిదీపట్నం హుమాయూన్‌నగర్ జామా మసీద్ ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించి స్థానికులతో పలు సమస్యలపై చర్చించారు.

- మెహిదీపట్నం

### సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలు




తెలుగుయూనివర్సిటీ, డిసెంబర్ 23 : 135 సంవత్సరాలుగా దేశ సేవలో తరిస్తున్న సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణ చర్యలతో మరో వందేళ్లకు పైగా మనుగడ సాగించనుందని సంస్థ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని సింగరేణి భవన్‌లో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సింగరేణి పతకాన్ని ఆవిష్కరించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేస్తూ సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారమని అన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడమే కాకుండా 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 245 మెగావాట్ల సోలార్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తూ లాభాల బాటలో పయనిస్తుందని అన్నారు. రానున్న 5 ఏండ్లలో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా నూతన గనులు ప్రారంభించనుందని, తద్వార 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి చేరుకోబోతుందని అన్నారు. ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉద్యోగులతో పాల్గొని బహుమతులని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 27 నుంచి వార్షిక ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్



కోఠిలోని ఐఎంఏ ఆడిటోరియంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఎంఏ నాట్కో చైర్మన్ డాక్టర్ ఎస్. రవీందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ దిలీప్ భానుశాలి

సుల్తాన్‌బజార్,డిసెంబర్ 23 : ఈ నెల 27, 28వ తేదీలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిటీ బ్రాంచి ఆధ్వర్యంలో వార్షిక ఆల్ ఇండియా మెడికల్ కాన్ఫరెన్స్–ఉత్సవ్ 2024ను నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ నాట్కో చైర్మన్ డాక్టర్ ఎస్. రవీందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ దిలీప్ భానుశాలి పేర్కొన్నారు. సోమవారం కోఠిలోని ఐఎంఏ ఆడిటోరియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్‌లో 2024–2025 సంవత్సరానికి జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ దిలీప్ భానుశాలిని నియమిస్తారని అన్నారు. ఐఎంఏ సిటీ బ్రాంచి నుంచి జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సిజీ శాఖ సంతోషం వ్యక్తం చేస్తుందని అన్నారు. ఐఎంఏ సిటీ బ్రాంచిలో 6 వేల మంది సభ్యులు ఉన్నారని, దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద శాఖ అని వారు తెలిపారు. వైద్య చికిత్సలో పరిణామాల గురించి చర్చ జరుపడమే ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ చర్చ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య అధ్యాపకులు, మెడికల్‌కు సంబంధించిన ప్రతినిధులు వివిధ దేశాల నుంచి 3 వేల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థాయిలో వైద్య సేవలు, నగరంలో నివసించే పేదలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ, పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, ఐఎంఏ జాతీయ నాయకులు డాక్టర్ కేతన్ దేశాయ్, డాక్టర్ అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సంజీవ్ సింగ్‌యాదవ్, ఐఎంఏ సిజీ బ్రాంచి శ్రీరంగ్ అబ్కారీ, సెక్రటరీ డాక్టర్ మినాజ్ నజీరాబాద్ హోని, ఆనంద్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



రవీంద్రభారతి, డిసెంబర్ 23: కూచిపూడి శాస్త్రీయ నృత్యాలను పరిరక్షించుకొని భవిష్యత్ తరాలకు అందించాలని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సాయి నృత్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం బిర్లఆడిటోరియంలో శిష్య శారదాంజలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు, విశిష్ట అతిథిగా మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, నిర్వాహకులు శాలీని శ్రీనివాస్న్, సౌమ్య శ్రీధర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సభకు ముందు నృత్యకారినుల కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

## కురుమలు రాజకీయంగా ఎదగాలి



శ్రీ శాంతామయ్య స్వామీజీని సత్కరిస్తున్న జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, దేవర శ్రీనివాస్, మాదారం కృష్ణ, హన్మంత్ హీరోడే, అమర్‌నాథ్ హీరోడే

అబిడ్స్, డిసెంబర్ 23 : కురుమలు ఐక్యంగా ఉంటూ రాజకీయంగా ఎదగాలని శ్రీ శాంతామయ్య స్వామీజీ అన్నారు. ఈ మేరకు జియాగూడలోని ఎంసీహెచ్ గ్రౌండ్స్‌లో శ్రీ భక్త కనకదాస్ 537వ జయంతి ఉత్సవాలను జియాగూడ శ్రీ మల్లన్న కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామీజీ మాట్లాడుతూ.. కర్నాటకలో మాదిరిగా తెలంగాణలో కురుమలు రాజకీయంగా ఎదగాలని కోరారు. జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, విద్యా, ఆర్థిక రంగాలలో ఎంతో వెనక బడి ఉన్నారని, వారి అభ్యున్నతికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మలక్‌పేట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం కృష్ణ, సంఘం చైర్మన్ వామన్‌రావు మెత్రే, వైజీనాతప్ప హీరోడే, కుంటబీర్ జగన్నాథ్, అధ్యక్షుడు హన్మంత్ హీరోడే, ప్రధాన కార్యదర్శి అమరనాథ్ హీరోడే, విట్టల్ పూజారి, ఈ రమేశ్, ప్రభు పూజారి, కె. శివాజి, కోశాధికారి గోండా రమేశ్, రమేశ్ డొద్దామని, శంకర్ మారగొండ, బీజేపీ నాయకులు మాణిక్ ప్రభు, తులసీదాస్ పాల్గొన్నారు.

### ముగ్గుల పోటీలు..



కాచిగూడ, డిసెంబర్ 23: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు అందించాలని జీహెచ్ఎంసీ మాజీ అధికారి రామస్వామి పిలుపునిచ్చారు. రామస్వామి ఆధ్వర్యంలో పీజేఆర్ పార్కులో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు రామస్వామి, యూసుఫ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తోజు శ్రీదేవి, ముత్తోజు ప్రియాంక, అంజలీదేవి, వరలక్ష్మి, లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.



### నుమాయిష్ నిర్వహణపై సమన్వయ సమావేశం

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జనవరి ఒకటవ తేదీ నుంచి నిర్వహించనున్న నుమాయిష్ విషయమై ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులతో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంష్ యాదవ్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె. నిరంజన్, కార్యదర్శి బి. సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డి. మోహన్, సభ్యులు అశ్విన్ మార్గం, సుఖేష్‌రెడ్డి, అబిడ్స్ ఏసీపీ ఎ. చంద్రశేఖర్, నాంపల్లి తాసీల్దార్ ప్రేమ్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

- అబిడ్స్




### క్రిస్మస్ వేడుకలు

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 23 : నాంపల్లి గృహకల్ప ఆవరణలోని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ వేడుకలలో కేంద్ర సంఘం మాజీ సభ్యురాలు కుమారి రేచల్ సువార్త సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్ విక్రమ్‌కుమార్‌లు కేక్ కట్ చేసిన అనంతరం డాన్ బాస్కో నవజీవన్ అనాథాశ్రమంలోని చిన్నారులకు నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకట్, మహిళా సభ్యులు ఉమ, గీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**సెయింట్ ఆన్స్ కాలేజ్‌లో..**

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నంలో ఉన్న సెయింట్ ఆన్స్ మహిళా కాలేజ్‌లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్‌కు సంబంధించిన నాటకాలను, అనేక రకాల సాంస్కృతిక ప్రదర్శనలను విద్యార్థినులు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ రీజియన్ ప్రొవిన్సియల్ సిస్టర్ ఆన్‌రోజ్, కరస్పాండెంట్ ప్రశాంతి, ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ రాణి పాల్గొని విద్యార్థినిలకు బహుమతులను అందించారు.




**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our Client namely Dr Malini Seshadri and Dr Malathi Sathyamoorthi both daughters Legal Heirs of Late Sri Kandadai Seshadri and Late Smt. Jayammal Seshadri, Legal Heirs have misplaced/lost Original Sale Deed bearing No. 1716/1962 dated 29.06.1962 Reg at S.R.O. Chikkadpalli, House bearing No. 2-2-647/121, Plot No. 9, Customs and Excise Employees Co-operative Housing Society, Bagh Amberpet, Hyderabad 500013, that they have inherited from their mother Late Smt. Jayammal Seshadri by virtue of will Dated 01-04-1997 Our Clients are intending to sell the subject Scheduled property. Any persons having the document or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the schedule property by way of sale, exchange mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lien, charges, easement or under any power of attorney whatsoever or otherwise whosoever is hereby required to return the document and return/notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below within (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right, or interests whatsoever in or over the schedule property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purpose and the sale shall be completed.

**SCHEDULE OF PROPERTY**

All that property bearing Municipal No. 2-2-647/121, Plot No. 9, Customs and Excise Employees Co-operative Housing Society, Bagh Amberpet, Hyderabad 500013 admeasuring 361 square yards, at Survey No. 25/3, 24, 26/2, 26/1, bounded by:- North: Plot No. 8, South: Plot No. 10, East: Plot No. 11, West: 30' Road.

Sd/- **Nihal Kovvali, Ch. Jagannatha Chary,**
Advocates
Flat No.2, Deepthi Apartments, 9-1-7/83/84, Sardar Patel Road, Secunderabad-500003. **Cell: 8008867779**